## ఎయిడెడ్ విద్యాసంస్థల చరిత్ర :

స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్ వారి కాలంలో సామాజిక సేవాభిలాష కలిగిన వ్యక్తులు, సంస్థలు కలసి ప్రభుత్వ రంగంలోని విద్యాసంస్థలు, ప్రజల విద్యావసరాలను పూర్తిగా అందించజాలవనీ, ప్రభుత్వ అనుమతితో ప్రైవేటు యాజమాన్యంలో విద్యాసంస్థలను నెలకొల్పి, తద్వారా పేద, బడుగు,బలహీన, మధ్యతరగతి వర్గాలవారి విద్యాభివృద్ధికి సహాయ చేస్తూ తమ దేశ భక్తిని చాటుకొన్నారు. స్వాతంత్ర్యానంతరం కూడా దేశంలోను, మన రాష్ట్రంలోనూ అవే పరిస్థితులు కొనసాగినాయి.

## డి.యస్.రెడ్డి కమిటి సిఫార్సులు మరియు జూనియర్ కళాశాలల ఆవిర్భావం

1) రివిజన్ ఆఫ్ రూల్స్ ఫర్ పేమెంట్ ఆఫ్ గ్రాంట్ ఇన్-ఎయిడ్ టు ప్రైవేట్ అండ్ ఎయిడెడ్ కళాశాలలు.- ఆర్.సి.నం.203-డి3/63., తేదీ: 09-04-1964

2) ఉస్మానియా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డి.యస్.రెడ్డి కమిటి సిఫార్సులు ప్రకారం. జి.వో.యమ్.యస్.నం.948, తేదీ: 01-04-1964. ద్వారా ఎయిడెడ్ సిబ్బందికి 100% జీతాలను ప్రభుత్వం చెల్లించే విధానం అమల్లోకి వచ్చింది.

3) జి.వో.యమ్.యస్.నం 1920, తేదీ.25-10-1968 ద్వారా మన రాష్ట్రంలో రెండు సం॥రాల ఇంటర్ విద్య మరియు ఇంటర్ బోర్డు ఏర్పాటు 1969-70 విద్యాసం॥రం నుండి ప్రారంభం.

4) జి.వో.యమ్.యస్.నం.1458, తేదీ. 28-06-1969 ద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేటు యాజమాన్యాల ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలు ప్రారంభించబడినాయి.

5) జి.వో.యమ్.యస్నం.2063.,25-08-1969 ద్వారా జూనియర్ కళాశాలల సిబ్బందికి పే స్కేల్స్ నిర్ణయించి ఇవ్వడం జరిగింది.

**6) 1979లో బ్యాంకుల ద్వారా ఎయిడెడ్ సిబ్బందికి జీతాలు చెల్లించే పద్ధతిని ప్రవేశపెట్టారు.**

## గ్రాంట్-ఇన్-పాలసీ - మార్పులు:

1975సం॥రంలో ఆనాటి జలగం వెంగళరావు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం 01-04-1977 నుండి బాలికల కళాశాలలు స్థాపించి 3సం॥రాలు, బాలుర మరియు కో-ఎడ్యుకేషన్ కళాశాలలకు 5సం॥రాలు పూర్తిచేసిన కళాశాలలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇచ్చే విధానం అమలులోకి వచ్చింది.

1980 తర్వాత మన రాష్ట్రంలో అనేక ప్రైవేటు జూనియర్ కళాశాలలు నెలకొల్పబడి, గ్రాంటు కోసం ప్రభుత్వాన్ని అభ్యర్థించే వాటి సంఖ్య పెరిగింది.వీటన్నింటికి గ్రాంటు ఇవ్వడం ప్రభుత్వానికి ఆర్థికభారం అవుతుందని భావించిన యన్.టి.ఆర్ ప్రభుత్వం కొత్తగా గ్రాంట్లను ఇవ్వడానికి నిరాకరించింది.అనాటి ఉపాధ్యాయ ఎమ్.యల్.సిల మరియు సంఘాల వత్తిడితో జి.వో 424 ఇచ్చి తిరిగి గ్రాంట్లు ఇవ్వడానికి 1985సం॥రంలో ఒక విధాన నిర్ణయం తీసుకొన్నప్పటికీ దానిని అమలును మాత్రం ఎన్నికల వెళ్ళడానికి ముందు 12-10-1989న జి.వో.నెం.333ని ఇచ్చింది.

తరువాత ఎన్నికలలో చెన్నారెడ్డిగారి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ఆ జి.వో అమలుకు నోచుకోలేదు. మరలా అధ్యాపకసంఘాల వత్తిడితో జి.వో.170,ది.16-04-1990నుండి సహాయక గ్రాంట్లను ఇస్తూ, గతంలో ఉన్న విధానానికి విరుద్ధంగా అప్పటికి ఎన్ని సంవత్సరాల సర్వీసు పూర్తిచేసినా సరే దానిని పరిగణలోకి తీసుకోకుండా ప్రారంభ పే స్కేలు నందు నియాయకం చేయడం జరిగింది.

అధ్యాపకులు దశాబ్దాలుగా సంక్రమించిన హక్కులను హరించడానికి అనేక శాసనాలు (Act 9 of 2000 to Act 5 of 2002 to Ordinance 3 of 2005 to Act 37/2005, Act 26/2006) చేసినారు. కోర్టు వత్తిడిమేరకు ఇచ్చిన జి.ఓ. నెం.32, ది.5-4-2004 కూడా అమలుకు నోచుకోలేదు.

ఈ చట్టాల వలన 1985కి పూర్వం నియామకం జరిగిన వారికి అన్ ఎయిడెడ్ కాలంలో చేసిన సర్వీసుకు ఇచ్చిన ఇంక్రిమెంట్లను సహితం 20 సం॥రాల తరువాత రికవరీ చేస్తున్నారు. ఎయిడెడ్ సర్వీసును మాత్రమే పింఛన్‌కి లెక్కిస్తున్నారు. పించన్‌లో కోత పడింది.ఈ సమస్య పరిష్కరిస్తామన్న ముగ్గురు ముఖ్యమంత్రులు**(వై.యస్,ఆర్., రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి)** ఇచ్చిన హామీ నెరవేరలేదు.

**కళాశాలల అనుమతుల మూంజూరులో వచ్చిన మార్పులు:**

ప్రభుత్వం వారు గ్రాంట్-ఇన్- ఎయిడ్ ఇవ్వడంలో తెచ్చిన మార్పులకు అనుగుణంగా కళాశాలల అనుమతుల విధానంలో కూడా మార్పును తెచ్చినాయి. ప్రభుత్వం మంజూరు చేయడం మానుకొని ఆ పని ఇంటర్‌బోర్డుకి అప్పగించడం - ఇబ్బడి ముబ్బడిగా ప్రైవేట్ కళాశాలల పుట్టుక - నేటికి అవి కార్పొరేట్ స్థాయికి ఎదగడానికి, తుదకు వారి చేతిలోకి ఇంటర్ విద్య చేర్చడానికి ఆ విధానాలు ఉపయోగపడినాయి.

**ఒక పక్క చదువు ఖరీదయింది! మరో పక్క ప్రభుత్వ నిధులతో నడిచే సంస్థల మనుగడ ప్రశ్నార్థకమవుతోంది? ఇక వాటిలో పనిచేసే సిబ్బంది సమస్యలు ఏళ్ళు గడచినా తీరడం లేదు.**

**సిబ్బంది జీతాల వెతలు :**

దేశంలోనూ మరియు రాష్ట్రంలోనూ ప్రభుత్వ యాజమాన్యం తరువాత పుట్టిన మొదటి ప్రభుత్వేతర యాజమాన్య వ్యవస్థ మా గ్రాంట్ ఇన్ ఎయిడ్ వ్యవస్థ. దీని తరువాత పుట్టిన స్థానిక సంస్థల యాజమాన్యాల విద్యాసంస్థల సిబ్బంది జీతాల వెతలు తీర్చిన ప్రభుత్వాలు, దీన్ని మాత్రం గాలికి వదిలేసినవి. 2004సం॥రంలో కంటితుడుపు చర్యగా జి.వో.103 ఇచ్చినా నేటికి అది అమలుకు నోచుకోలేదు. ఈ నాటికి మా సర్వీసులో మచ్చుకు ఒక్క నెల కూడా సమయానికి జీతం తీసుకున్న జాడలేదంటే అతిశయోక్తికాదు.

**రీడిప్లాయిమెంట్ విధానం :**

1996 సం॥రంలో ఇచ్చిన 890 జి.వొ ప్రకారం ఎయిడెడ్ కళాశాలలోని మిగులు సిబ్బంది ఉంటే వారిని అవసరమున్న ఎయిడెడ్ కళాశాలలకు బదిలీ చేయాలన్న దాన్ని పట్టించుకోకుండా కళాశాలలోని సెక్షన్స్‌కి ఉండవలసిన విద్యార్థుల సంఖ్యను అమాంతం పెంచి, ప్రభుత్వఖర్చును తగ్గించుకోవాలని 2005లో రిడిప్లాయ్‌మెంట్‌ను అధికారులు తెరమీదకి తెచ్చి ప్రభుత్వ కళాశాలలకు బదిలీలు చేసినారు. సంఘంలో ఎయిడెడ్ కళాశాలల పరపతిని దెబ్బతీసినారు.

**నియామకాలు నిలుపుదల - నిషేధం- నిర్లిప్తత :**

ఒక దశాబ్దకాలం పాటు నియామకాలపై (1995 నుండి 2006 వరకు) అప్రకటిన నిషేధాన్ని అమలు చేసిన ప్రభుత్వాలు, దాన్ని స్థిరీకరించుకోవడానికి జి.వో.35ని ది.27-03-2006న తెచ్చి ఎయిడెడ్ వ్యవస్థకు భవిషత్ లేకుండా చేసినాయి.

యస్.సి., యస్.టి మరియు పి.హెచ్.వారికోసం సవరణచేసిన 35జి.వో అమలలో కూడా ప్రభుత్వాలు నిర్లిప్తితతో వ్యవహరించుచున్నాయి. ఎందరు ముఖ్యమంత్రులు మారినా ఎన్ని ఉద్యమాలు చేసినా, ఎంతమంది ప్రాతినిధ్యం చేసినా ఫలితం శూన్యం.

**హెల్త్ కార్డుల సౌకర్యం :**

ప్రభుత్వ సిబ్బందికి జి.వొ 184 ద్వారా హెల్త్‌కార్డులతో క్యాష్‌లెస్ వైద్యం, ప్రభుత్వరంగ కార్మికులకు ఇ.యస్.ఐ సౌకర్యం, సాధారణ పౌరులకు ఆరోగ్య శ్రీ వంటి సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వాలు మరి ఎయిడెడ్ సిబ్బంది ఏం పాపం చేశారో కానీ ఏ విధమైన వైద్య సదుపాయానికి నేటికి నోచుకోలేదు.

2005 మరియు2010 పి.ఆర్.సి కమిటీలు ఉద్యోగులకు మెడికల్ రిఎంబ్రెస్‌మెంటు స్థానంలో ఇన్‌సూరెన్సు పథకం అమలులో ఎయిడెడ్ సిబ్బందిని చేర్చుకోవాలని సిఫార్సు చేసినా నేటికీ పట్టించుకోవడం లేదు.

**టీ.పి.యఫ్ (టీచర్స్ ప్రావిడెండ్ ఫండ్) నిలుపుదల :**

జి.పి.యఫ్ (జనరల్ ప్రవిడెండ్ ఫండ్ పథకం) రాకపోగా 2006సం॥లో ఉన్న టి.పి.యఫ్ (టీచర్స్ ప్రావిడెండ్ ఫండ్) ను నిలుపుదల చేసినారు.ఒక్క మన రాష్ట్ర ఎయిడెడ్ సిబ్బందికి మినహా ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలలో జీతం కాని వేతనాలు పొందే అందరికీ ఏదో రకమైన ప్రావిడెండ్ ఫండ్ పథకాలు ఉన్నాయి.

**గ్రూపు భీమా పథకంలో కూడా వివక్ష :**

ప్రభుత్వ మరియు స్థానిక సంస్థల సిబ్బందికి రిస్క్‌లోను, ఉద్యోగవిరమణానంతరం అధిక ప్రయోజనాన్నిచ్చే జి.ఐ.యస్ (గ్రూను ఇన్‌సూరెన్స్ స్కీం) అనే ఇన్శూరెన్స్ సౌకర్యం ఉంది. మరి ఎయిడెడ్ సిబ్బందికి నామినల్ బెనిఫిట్ వచ్చే యన్.జి.యస్.యల్.ఐ తో సరిపెట్టుకోవాల్సిన స్థితి.

పైన చెప్పిన పథకాలు ఉద్యోగులు జీతం నుండి చెల్లించేవి. అయినప్పటికి వీటిని అమలు చేయమని సంఘాలు ఎన్ని సార్లు ప్రాతినిధ్య చేసినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు.

**లీవు సౌకర్యాల అమలులో అసమానతలు :**

ప్రభుత్వ సిబ్బందికి ఇచ్చే లీవు సౌకర్యాలు అన్నీ ఎయిడెడ్ సిబ్బందికి వర్తిస్తాయి అని జి.వోలు స్పష్టంగా ఉన్నా అమలులో మాత్రం వివక్షతకు గురిచేస్తున్నారు.

1. 2010 పి.ఆర్.సి కమీషన్ సిఫార్సులు మేరకు వచ్చిన జి.వొ.154 ప్రకారం అర్థజీతపు సెలవుతోకలిపి సంపాదిత సెలవును నగదుగా మార్చుకొనే సౌకర్యం మాత్రం వచ్చిన 5సం॥రాల తరువాత తెలంగాణా **ప్రభుత్వ చలవతో** ప్రభుత్వ సిబ్బందితో పాటుగా ఎయిడెడ్‌కి వచ్చింది. ఇది ఒక శుభ సూచిక.
2. ప్రభుత్వంలో అన్ని విభాగాలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు అలాగే మాతో పనిచేస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని మహిళా సిబ్బందికి జి.వో 3, ప్రకారం ఇస్తున్న 5రోజుల స్పెషల్ క్యాజువల్ లీవు సౌకర్యం నేటికి ఎయిడెడ్ మహిళా సిబ్బంది నోచుకోలేదు. మన రాష్ట్రంలోని అన్ని యాజమాన్యాలలోని మహిళా ఉపాధ్యాయ,ఉద్యోగులందరికీ ఈ సౌకర్యం ఉంది.
3. ఎన్నికలలో పనిచేసిన సిబ్బందికి ఇచ్చే సంపాదిత సెలవులు, ఎయిడెడ్ సిబ్బందికి మాత్రం గత రెండు ఎన్నికల నుండి ఏవో సాకులతో కాలం గడుపుతున్నారు కాని ఇవ్వడంలేదు.

**నేటికీ అమలుకు నోచుకోని కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీము:**

జి.వో.35కి సవరణ ప్రకారం చాల పరిమితంగా జరిగిన యస్.సి.,యస్.టి.బ్యాక్ లాగ్ నియామకాలలో 2004సం॥ తరువాత నియామకం అయిన వారు కాంపెన్సేటరీ పించన్ పథకానికి అర్హులు. జి.వో.655 ప్రకారం వీరికి కూడా ఆ పథకం వర్తిస్తుందని ఉన్నా దాన్ని కూడా అమలు చేయటంలేదు. జి.వో వచ్చి సం॥రాలైనా నేటికీ దాని ఇంప్లిమెంటేషన్‌కు ఎలాంటి మార్గదర్శకాలు లేవని సాకుతో కాలం గడుపుతున్నారు.

**ప్రొసీజర్ పేరుతో ఇబ్బందులు :**

నాన్ టీచింగ్ సిబ్బందికి దశాబ్దాలకాలంనుండి ఉన్న కొద్దిపాటి ప్రమోషన్లకు అనుమతులు చాలా పరిమితం. చివరకు ఎయిడెడ్ సిబ్బందిఉద్యోగ విరమణానంతర ప్రయోజనాల కోసం అప్లయిచేసుకోనే విధానంలో కూడా జాప్యంతో కూడుకున్నది. ఇంత సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వాలు పనిచేస్తున్నా సరే అవి మాకు వర్తించడంలేదు.

**ముగింపు :**

దశాబ్దకాలం పాటు సాగిన మా సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ప్రభుత్వ ఉద్యోగులకిచ్చే ప్రభుత్వాలు ఇచ్చిన సౌకర్యాల వివరాలు :

1) 100% జీతాలు బాంకు ద్వారా ఇవ్వడం 2) డి.ఏ. 3) పి.ఆర్.సి 4) ఎఫ్.ఆర్ రూల్స్–ఉద్యోగ భద్రత 5) లీవు రూల్స్ 6) పింఛన్ సౌకర్యాలను ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా స్థూలంగా వర్తింపు చేసిన ప్రభుత్వాలు, ఇంత సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినప్పటికీ ప్రభుత్వాలు ప్రొసీజర్ పేరుతో మా పైన సవతి తల్లి ప్రేమను చూపిస్తూ, అడుగడుగునా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.

అన్నీ ఎదురుగా ఉన్నా అల్లుడినోట్లో శని అన్న చందంగా, పరిమినెంట్ ఉద్యోగమున్నా సమయానికి అందని ప్రయోజనాలతో మనశ్శాంతి కరవైన జీవితం గడపడం మా వంతైంది.

**అభ్యర్థన :**

కొత్తగా ఏర్పడిన మన రాష్ట్రంలోనైనా మా ఉద్యోగ చివరాంకంలో మనశ్శాంతితో హుందాగా ఉద్యోగం చేసుకునే అవకాశాన్ని కల్పించాలని, కల్పిస్తారన్న నమ్మకంతో వినమ్రతతో అభ్యర్థిస్తూ ...

మీ విధేయులు

## సి.నా.రే గజల్

పరులకోసం పాటు పడని నరుని బతుకు దేనికనీ
మూగనేలకు నీరందివ్వని వాగు పరుగు దేనికనీ
తాతలు తాగిన నేతుల సంగతి – నీతులుగా పలికెను మన సంస్కృతి
జల్లుకి నిలవని, ఎండకు ఆగని చిల్లుల గొడుగు దేనికనీ
పరులకోసం పాటు పడని – నరుని బతుకు దేనికనీ
మూగనేలకు నీరందివ్వని – వాగు పరుగు దేనికనీ

ఆదర్శాలకు నోళ్ళు చాలవూ– ఆశయాలకు ఫైళ్ళు చాలవూ
పదపదమంటూ పలుకులే గానీ – కదలని అడుగు దేనికలనీ
జలవిద్యుత్తుకు కరువేలేదు – జనసంపత్తికి కోదవేలేదు
అవసరానికి మీటనొక్కితే – అందని వెలుగు దేనికనీ
పరులకోసం పాటు పడని నరుని బతుకు దేనికనీ
మూగనేలకు నీరందివ్వని వాగు పరుగు దేనికనీ

శిశు హృదయానికి కల్లలులేవూ– రసరాజ్యానికి ఎల్లలులేవూ
లోపలి నలుపు సినారేకు తెలుసూ – పైపై తొడుగు దేనికనీ
పరులకోసం పాటు పడని నరుని బతుకు దేనికనీ
మూగనేలకు నీరందివ్వని వాగు పరుగు దేనికనీ